పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 11, 2018.

పోలియో రహిత జిల్లాగా చేయుటకు 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియే చుక్కలు వేసే కార్యక్రమంలో తల్లిదండ్రులందరు భాగస్వాములై తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని జాయింట్ కలెక్టర్.ఎ.మల్లిఖార్జున కోరారు. ఆదివారంనాడు ముత్తానగర్ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన రెండవ విడత పల్స్‌పోలియో కార్యక్రమంలో జేసి పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు . ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రెండవ విడత పల్స్‌పోలియో ఇమ్యూనైజేషన్ ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు జిల్లాలోని 0-5 సంవత్సరాలు వయస్సుగల 4 లక్షల 96 వేల 272 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. జిల్లాలో 3792 పోలియో బుత్‌లు ఏర్పాటు చేసి, మొదటి రోజున 95 శాతం పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.12,13 తేదీలలో ఇంటింటికీ వెళ్లి ఈ ఈడు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి నూరు శాతం చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పోలియో వ్యాధి అంతర్జాతీయ ప్రయాణికులు మూలంగా మన దేశానికి పోలియో వ్యాధి ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. సంవత్సరానికి రెండు సార్లు మన దేశమంతటా ఒకే తారీఖున పల్స్‌పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో అందరూ భాగస్వాములై 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి జయప్రదం చేయాలని జేసి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమంలో జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతోందన్నారు. కాకినాడలో 190 సెంటర్లలోపోలిటయో చుక్కలు కార్యక్రమంను నిర్వహించడం జరుగతుందని, ప్రజలందరూ తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. గతంలో పోలియో బూతులు, పాఠశాలల్లోనే ఈ చుక్కలు వేసేవారని, ఇప్పుడు బస్‌స్టాండ్‌లలో, రైల్వే స్టేషన్లలో, జన సమూహాలు ఉన్న ప్రాంతాలలో వీటిని వేయడం జరుగుతుందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ వివిధ పథకాల ద్వారా వైద్యసేవలందజేసినప్పటికీ ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఎన్ని మార్లు పోలియో చుక్కలు వేయించినా, 0-5 సంవత్సరాలలోపు పిల్లందరికీ పోలియో బూత్‌లకు వచ్చి పోలియో చుక్కలు వేయించాలన్నారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆనారోగ్యాల నుండి కాపాడవచ్చని, తద్వారా సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులను కాపాడవచ్చని ఆయన కోరారు. ప్రయాణాల వలన అందుబాటులో లేని పిల్లలకు ఈ నెల 12,13 తేదీలలో ఇంటిటింటికీ వచ్చే బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

ఈ కార్యక్రమంకలో డిఎంహెచ్‌ఓ డా॥ చెంచయ్య, ఇమ్యూనైజేన్ అధికారి డా. మల్లక్, తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సుంకర తిరుమల కుమార్ తదితరులు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )